www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
25 ఫిబ్రవరి 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08



## అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

శాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డివనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(నినాదం న్యూస్) బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృష్ణ గ్రామంలో ప్రారంభించిన కృష్ణమ్మ క్లస్టర్ విజయసంకల్పయాత్ర శనివారం వనపర్తి నియోజకవర్గంలో ఖిల్లా ఘనపూర్ లో ప్రారంభమై వనపర్తి పట్టణానికి చేరుకొని భారీ రోడ్ షో తో రాజీవ్ చౌరస్తాకు చేరుకొని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ అధ్యక్షతన కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది యాత్రకు బిజెపి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు ఏవియన్ రెడ్డి సభను ఉద్దేశించి ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పేరుతో 420 హామీలతో అధికారంలోకి వచ్చి 70 రోజులు అవుతున్న ఒక హామీ కూడా నెరవేర్చలేదని కేవలం ప్రకటనలతోనే రెండు నెలలుగా కాలం సాగదీశారని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే పది సంవత్సరాల రాష్ట్ర బడ్జెట్ సరిపోదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే రాష్ట్రంలోని 17 పార్లమెంటు స్థానాలు గెలిస్తేనే అమలు చేస్తామని ప్రజలను బెదిరించే సాయికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగజారాడని కానీ కేంద్రంలో గత పది సంవత్సరాలలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ఒక్క అవినీతి మరక, మత ఘర్షణలు లేకుండా ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలబెట్టాడని దేశంలో 40 స్థానాలు కూడా గెలవలేని కాంగ్రెసు కేంద్రంలో అధికారంలోనికి రావడం కల అని అన్నారు, 400 పైగా స్థానాలతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడవసారి అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వస్తే మోడీ గ్యారెంటీగా ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలబెడతాడని మోదీ హామీ తప్పక నెరవేరుస్తాడని తెలిపారు వనపర్తి నియోజకవర్గం ప్రజలందరూ పార్లమెంటు ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థిని గెలిపించి భారత దేశ అభివృద్ధిలో నాగర్కర్నూలు కూడా పాలు పంచుకునేలా తీర్పునియాలని పేర్కొన్నారు. యాత్రలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాత్ర ఇన్చార్జిగా బంగారు శృతి, సహ ఇన్చార్జిగా శ్రీవర్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, బి శ్రీశైలం, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి జ్యోతి రమణ సహ ఇంచార్జ్ చిత్తారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

- మార్చి 3 నుంచి 5 వరకు ఇంటింటికి పల్స్ పోలియో కార్యక్రమం
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ



**పెద్దపల్లి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** పిల్లల నిండు జీవితానికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పిలుపునిచ్చారు.శనివారం ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయు కార్యక్రమం పై సంబంధిత అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదేళ్లలోపు చిన్నారులకు మార్చి 3న ఏర్పాటు చేసే పోలియో బూత్ లలో పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందని, తదుపరి రెండు రోజుల పాటు సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసుకోని వారిని గుర్తించి వేయాలని, జిల్లాలో వంద శాతం 0-5 చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని తెలిపారు.జిల్లాలో మార్చి 3 నుంచి మార్చి 5వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని, జిల్లాలో 62 వేల 700 మంది 0-5 వయసు గల పిల్లలు ఉన్నారని వీరందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అధికారులకు ఆదేశించారు. 400 పోలియో బూతులు ఏర్పాటు చేస్తున్నట్లు, పోలియో చుక్కలు కార్యక్రమం లో పాల్గొనే వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లకు త్రాగునీరు, భోజన సదుపాయం మున్సిపల్ కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు కల్పించాలని ఆదేశించారు. దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పల్స్ పోలియో చుక్కలు వేయుటకు బస్టాండ్లు, రైల్వే స్టేషను, ముఖ్యమైన కూడలి ప్రాంతాలలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పోలియోపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో టాం-టాం ద్వారా పోలియో కార్యక్రమం నిర్వహించే తేదీలు, బూత్ వివరాలు ప్రజలకు తెలియ జేయాలని, మైక్ ల ద్వారా గ్రామాల్లో ప్రతి ఒక్కరికి పల్స్ పోలియో కార్యక్రమం గురించి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలనీ తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధు మోహన్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఏ.వెంకటేశ్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ వేణు మాధవ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కృపా బాయ్, టిఎస్ ఆర్టిసి అధికారులు కె.ఆర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు రాజగోపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలువురు ఐపిఎస్‌లకు పదోన్నతులు

- అదనపు డిజి గా స్టీఫెన్ రవీంద్ర
- ఐజిలుగా మరో ఆరుగురు ఐపిఎస్ అధికారులు



**ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 24( నినాదం న్యూస్) :** రాష్ట్రంలో పలువురు ఐపిఎస్ అధికారులకు పదోన్నతులు లభించాయి. ప్రస్తుతం హెూం గార్డు ఐజిగా ఉన్న 1999 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన స్టీఫెన్ రవీంద్రకు అదనపు డిజిగా పదోన్నతి కల్పిం చారు.తెలంగాణ క్యాడర్,2006 బ్యాచ్ కు చెందిన మరో ఆరుగురు ఐపిఎస్ అధికారులకు సైతం పోలీసుశాఖ ఐజిలుగా పదోన్నతి కల్పించింది. కార్తికేయ,కె రమేష్ నాయుడు,ఎవి రంగనాథ్,వి సత్యనారాయణ,బి సుమతి,ఎం శ్రీనివాసులు మొదలగు అధికారులకు ఐజిగా పదోన్నతి కల్పిస్తూ శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

## పాదం మోపంగనే ప్రమోషన్

- రామగుండం కొత్త సిపికి ఐజిగా పదోన్నతి
- తొలి సిపి దుగ్గల్ మొదలు కొత్వాల్ ప్రమోషన్ స్వాగతం
- రాష్ట్రంలో తాజా ఐజిలుగా ఆరుగురు ఐపిఎస్ లు



రామగుండం కొత్త సిపి కి ఐజి గా పదోన్నతి లభించింది. కొత్త ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఇటీవల పోలీసు శాఖ చేపట్టిన బదిలీల్లో భాగంగా కమిషనర్ శ్రీనివాసులు రామగుండం నూతన సిపి గా నియతమితు లయ్యారు. కాగా శనివారం డిఐజిలుగా ఉన్న కొందరు ఐపిఎస్ అధికారులకు ఐజిలుగా పదోన్నతులు లభించాయి. వీరిలో రామగుండం కమిషనర్ శ్రీనివాసులు సైతం ఉన్నారు. గతంలో పనిచేసిన వి. సత్యనారాయణ,చంద్రశేఖర్ రెడ్డి,రెమా రాజేశ్వరి,ప్రస్తుతం నూతన సిపీ శ్రీనివాసులు.కాగా కమిషనరేట్ కు తొలి సిపి గా వచ్చిన విక్రమ్ జిత్ దుగ్గల్ కు సైతం ఇక్కడి నుండి డిప్యుటేషన్ పై పంజాబ్ కు వెళ్లిన కొద్దిరోజులకే స్పెషల్ గ్రేడ్ అధికారిగా ప్రమోషన్ లభించింది.దీంతో రామగుండం కమిషనరేట్ లో పాదంమోపిన వెంటనే సిపి లను ప్రమోషన్ పలకరించే సంప్రదాయం కొనసాగు తోందనే నానుడి స్థానికంగా నానుతోంది.

# మీ సేవాల నిర్వాహకులు ప్రజల మన్ననలు పొందాలి

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా లో శనివారం మీసేవా అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజీవగాంధీ ఆడిటో రియం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నిజామాబాద్ ఆర్డీవో రాజేందర్ హాజరై మాట్లాడుతూ మీ సేవలు ప్రజలకు ప్రభుత్వాని కి వారదులని ప్రజలు ప్రభుత్వానికి సంబంధిచిన అనేక సేవలను మీసేవ ద్వారా పొందుతున్నారని అన్నారు. అందుకే ప్రభుత్వం రిజిస్ట్రేషన్ లను సైతం మీసేవ కేంద్రాలకు అప్పచెప్పారని అన్నారు. మీ సేవా నిర్వాహకులు ప్రజలకు మంచి సర్వీస్ ను అందజేసి ప్రజల వద్ద మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్బంగా మీసేవ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ 2011సంవత్సరం లో ప్రారంభ మైన ఆఫ్టేన్ కేంద్రాల నుండి నిత్యం ఎన్నో



సర్వీస్ లను ప్రజలకు అందజేసినా కనీసం కమీషన్ నెల కు రూ. 2 నుండి 3 వేలు కూడా మించడం లేదని వాపోయారు. నెల వచ్చే సరికి రూమ్ రెంట్, కరంట్ బిల్, నెట్ బిల్ మొత్తం కలిపి దాదాపు 15 వేల వరకు ఖర్చు అవుతుండటం తో ఫోన్ రీఛార్జ్ ను సైతం చేస్తూ ప్రైవేట్ ఆన్లైన్ సర్వీసులపై ఆధారపడి నెట్టుకోస్తున్నానని నిర్వాహకుల సమస్య లను అధికారులు రాష్ట్ర స్థాయి అధికారులకు తెలిపి కమిషన్ పెంచాలని కోరారు. కొందరు ప్రైవేట్ ఇంటర్ నెట్ సెంటర్, ఆన్లైన్ సెంటర్ వాళ్ళు చేసే తప్పిదాల వల్ల మీసేవ నిర్వాహకులకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. మీసేవ కేంద్రాలు ప్రభుత్వ అధికారుల ఆధీనం లో కొనసాగుతాయి కావున నిర్వాహకులకు తప్పులు చేయడానికి అవకాశం ఉండదని, ప్రైవేట్, నెట్ కేఫ్ వాళ్ళ తప్పిదాలు మీసేవ లపై పడి నిందలు వస్తున్నాయని అన్నారు. ఈ సమ్మేళనం లో పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొని పలు సర్వీ సులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో యోహాన్, జిల్లా మీసేవ ఈడీఎం లు కార్తీక్, అర్జున్, సీఎస్ ఈ డీఎం గౌతమ్ తహసీల్దార్ లు అనిరుద్, నాగార్జున్, బాబూసింగ్, ఎంఎస్ వో దాస్ లు పాల్గొన్నారు. జిల్లా మీసేవ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులు చందుపట్ల శ్రీనివాస్, కార్యదర్శి సీతారి క్షవీన్, ఉపాధ్యక్షులు గొనె విశ్వనాథం, కోశాధికారి సబ్బానీ దర్మానందం, సంయుక్త కార్యదర్శులు, చుక్కల రాజేష్, ఆర్గనైజేషన్ కార్యదర్శి పెద్దోళ్ల కిషోర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు %స్రజతీ%, షఫీ హైమద్,బండి రవి, మండల స్థాయి అధ్యక్షులు మీసేవ, ఆధార్, %ఎంఎ% నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### -కాంగ్రెస్ పార్టీ మోతే మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి



**కోదాడ (మోతే), ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మోతె మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు.మోతె మండలం లాల్ తండా గ్రామంలో శనివారం నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంజూరు చేయించిన ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలని మంత్రికి వినతి

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్) :ఎన్సీఎస్ఎఫ్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలని చెరుకు ఉత్పత్తి దారుల సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా పర్యటనలో ఉన్న శాసన సభ వ్యవహార శాఖ మంత్రి, చక్కెర ఫ్యాక్టరీ పునరుద్దరణ కమిటీ ఛైర్మెన్ మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్సీఎస్ ఎఫ్ సారంగ పూర్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో , 99 ఎకరాల విస్తీర్ణంలో నాలుగు శాసన సభ నియోజకవర్గ పరిధిలో 117 గ్రామ పంచాయతి పరిధిలోని 23 వేల 216 మంది రైతులు సభ్యులుగా ఉన్నారన్నారు. 900 మంది కార్మికులతో . రెగ్యూలర్ 5 నుంచి 6 వేల మంది రైతులు చెరుకు సరఫరా చేస్తూ నిత్యం కళకళలాడే విధంగా ఫ్యాక్టరీ నడిచిందన్నారు. 1987 సంవత్సరంలో ఫ్యాక్టరీ ప్రారంభై 2008 నాటికి మంచి లాభాలతో కొనసాగగా గత పాలకుల తప్పుడు విధానాలు, రైతు వ్యతిరేక విధానాలు, అవినీతి అధికారుల అసత్వంతో లాభాలలో ఉన్న ఫ్యాక్టరీని నష్టాల వైపుడు నెట్టి వేసినారన్నారు. దీని ఫలితంతగా 2008 లో మూతపడిందని, అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఫ్యాక్టరిని పునరుద్ధరి స్తామని రైతులకు హామీ ఇచ్చిన బిఆర్ యస్ పార్టీ 9 సంవత్సరాలైనా వారి హామీని నిలబెట్టుకోలేదని, రైతులని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఇచ్చిన హామీలో భాగంగా తమరి నాయత్వంలో సబ్ కమిటీని నేశారని, దీనిని స్వాగతిస్తున్నామని, ఇదే సందర్భంలో ఈ స బ్ కమిమిటి లో సారంగపూర్ చక్కెర ఫ్యాక్టర్ లేకపోవడం విచారి స్తున్నామన్నారు. ఎన్సీఎస్ఎఫ్ ఫ్యాక్టరీని కూడా సబ్ కమిటీలో చేర్చాలని కోరుతున్నామన్నారు. ఈ ఫ్యాక్టరీపై ఆధారపడిన వేలాది మంది రైతులు చెరకు వండించడానికి ఇప్పటికీ సిద్ధంగా ఉన్నారని మంత్రికి తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు బొడ్డు గంగారెడ్డి ఉన్నారు.

# కేతపల్లిలో తాగునీటికి కటకట



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(నినాదం న్యూస్) :**
వనపర్తి జిల్లా పానగల్ మండల పరిధిలోని కేతపల్లి గ్రామంలో గత రెండు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు వాపోయారు ముఖ్యంగా గ్రామంలోని గుండ్ల చెరువులోని పెద్ద బోరు నుండి నీటి సరఫరాను ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా నీళ్లు సరఫరా జరిగేదని గ్రామంలో ఒకేసారి బోర్లు చెడిపోవడంతో త్రాగునీటి సమస్యను ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు త్రాగునీటి సమస్యపై అధికారులు పట్టించుకోకపోవడం త్రాగునీటి కష్టాలు తప్పడం లేదని గ్రామస్తులు వాపోయారు ముఖ్యంగా మిషన్ భగీరథ నీటిని గ్రామానికి సరఫరా కాకపోవడం బోరు మోటర్లు ఎండిపోవడం హ్యాండ్ బోర్లు ఉన్న పని చేయడం లేదన్నారు అసలే వేసవి కాలం రావడం త్రాగునీటి సమస్య రావడంతో సర్పంచుల పదవీకాలం ముగియడంతో పంచాయతీ కార్యదర్శుల పాలనలో తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలనిగ్రామస్తులుపేర్కొంటున్నారు గ్రామంలో ట్యాంకులలో శుభ్రత లేకపోవడం క్లోరినేషన్ చేయకపోవడం దుర్వాసన వస్తుందని గ్రామస్తులు అధికారులతో మొరపెట్టుకున్నారు నీటి సమస్య ఏర్పడడంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ప్రత్యేక అధికారి లక్ష్మణ్ నాయక్ శనివారం నీటి సమస్యపై గ్రామస్తులతో కలిసి ట్యాంకులను పరిశీలించారు.త్రాగునీటి సమస్యపై గ్రామ కార్యదర్శి హరితకు ఫోన్ ద్వారా వివరణ కోరగా స్పందించలేదు ప్రత్యేక అధికారి లక్ష్మణ్ నాయక్ వివరణ కోరగా త్రాగునీటి సమస్య పరిష్కరిస్తామని హ్యాండ్ బోర్లు ఉంటే రిపేరు చేయిస్తామని తెలిపారు

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు

**కేసముద్రం ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
కేసముద్రం మండలం తౌర్య తండ గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బ తండాలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి మంజూరు అయిన 5 లక్షల విలువ చేసే రెండు సీసీ రోడ్లను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు సీసీ రోడ్లను కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో తౌర్య తండా మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు బండారు దయాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు రాము, మాజీ ఉప సర్పంచ్ వాంకుడోత్ మంగమ్మ, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు ముడావత్ రామ్ చంద్రు, భూక్య రామ్ తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ రమేష్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాంకుడోత్ బాబులాల్, మాజీ వార్డు సభ్యులు శ్రీధర్, మాలోత్ హర్య, వాంకుడోత్ సునీత రాజు, వాంకుడోత్ వాగ్య, తండ నాయకులు వీరన్న, అశోక్, మైబు, రాము, భీమా తదితరులు పాల్గొన్నారు..

# జనం నుంచి వనంలోకి అమ్మవార్లు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 నినాదం న్యూస్ :**
గత మూడు రోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగిన వెంచరామి సమ్మక్క సారలమ్మ పురేడు గుట్ట జాతర శని వారం ప్రశాంతంగా ముగిసింది. తల్లులను వైభవోపేతంగా జనం నుండి వనం లోకి తరలించారు. భక్తులు అర్పించిన కానుకల హుండీలను జాతర కమిటీ, పోలీసుల ఆధ్వర్యంలో వెంచరామి ప్రాథమిక పాఠశాల లోకి తరలించినట్లు ఎండోమెంట్ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ప్రశాంతంగా ముగిసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జాతర సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను ఆదివారం లెక్కించనున్నట్లు వారు తెలిపారు. కమిటీ



సభ్యులతోపాటు కాంగ్రెస్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు మూల శంకర్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్

### -ఆధ్వర్యంలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 నినాదం న్యూస్ :** మహాదేవపూర్ మండల కేంద్రంలో ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు యువ నాయకులు దుద్దిల్ల శ్రీను బాబు జన్మదినం సందర్భంగా పెద్దెత్తున నినాదలు చేస్తూ కేక్ కటింగ్ వేడుకలు నిర్వహించారు అనంతరం మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు అంతా కలిసి రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేశారు

# సమ్మక్క సారక్కను దర్శించుకున్న రవి నాయక్



**మహేశ్వరం, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు ముడావత్ రవి నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి సమ్మక్క సారక్క గద్దె అమ్మవారిని సందర్శించారు. జాతర సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల, ప్రత్యేక పూజలు సమ్మక్క సారక్క అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లుగా ఉపాధ్యక్షులు రవి నాయక్ తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదంతో నియోజకవర్గం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశంతో దినదిన అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత చింతన అలవర్చుకోవాలని దైవ మార్గంలో ని సన్మార్గం ఉంటుందని లోక కల్యాణం కోసం నిర్వహించిన అమ్మవారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదంతో గెలుపు సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఆలయ అభివృద్ధి భక్తుల సహకారంతో అభివృద్ధి చెందుతుందన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో దూరాలోచన కు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని భగవంతుని చేరువ కావాలని, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. అనంతరం స్థానిక భక్తులు ప్రత్యేక వారికి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్చారణలతో పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అదుపుతప్పిన ద్విచక్ర వాహనం... ఒకరు మృతి



**సిర్పూర్, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం లోని చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన లెందుగురి అజయ్(21) వేంపల్లి రైలు గేటు సమీపంలో శు క్రవారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. చింతలమానేపల్లి డబ్బా గ్రామానికి చెందిన అజయ్, కౌటాల మండలం బోధన్ పెల్లి గ్రామానికి చెందిన కొట్రంగి శ్రీశైలం, కౌటాలకు చెందిన రాజేష్ ముగ్గురు శుక్రవారం రాత్రి కౌటాల నుండి కాగజ్ నగర్ కు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. సిర్పూర్ కాగజ్నగర్ మధ్యలో వేంపల్లి రైల్వే గేట్ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో లెందుగురి అజయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. గాయాల పాలైన రాజేష్, శ్రీశైలం కాగజ్నగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్నారు. అజయ్ తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు. అజయ్ మృతితో వారి కుటుంబంలో, డబ్బా గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# లావణ్య ఆధ్వర్యంలో శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



**గోదావరిఖని ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అధ్వర్యంలో యువనాయకులు శ్రీ దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదినం సందర్భంగా ముస్త్యాల గ్రామం లో కేక్ కటింగ్ చేయడం జరిగింది. లావణ్య మాట్లాడుతు నిత్యం ప్రజా సేవలో నేనున్నానంటూ ప్రజా నికానికి అందుబాటులో ఉండే మన దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదినం ఘనంగ నిర్వహించడం జరిగింది. పేద ప్రజల ఆశ జ్యోతి పేదల పెన్నిధి ప్రజలకు అందుబాటులో ఉంటూ పోన్ కాల్ తోనే ఎంతటి సమస్య నైన పరిష్కరించే మన నాయకులు శ్రీను బాబు కీ ముస్త్యాల గ్రామం తరుపున మరొక్క సారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరుగుతుం దని తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య అన్నారు. ఈకార్యక్రమం లో మాజీ సర్పంచ్ నడిపెల్లి కళా రాని, రాజేశ్వర్ రావు, మాజీ వార్డు మెంబర్ రక్షిత్, యూత్ నాయకులు సాయి.( గుప్తా).శివ సన్నీ భాస్కర్ రెడ్డి రాజనర్సు మల్లేష్ సంపత్ సురేశ్ నవీన్ రాజయ్య తిరుపతి కనకరాజు పాల్గొన్నారు .

# షిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం

### విశేష సంఖ్యలో హాజరైన భక్తులు



**మంథని ఫిబ్రవరి 24( నినాదం న్యూస్)** మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాఘ మాసం పౌర్ణమి తిథి రోజున సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఎంతో శ్రేయస్కారం. ప్రతినెలా పౌర్ణమి రోజున ఇక్కడి ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రోజున కీర్తిశేషులు మహావాది నరసయ్య గారి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు మహావాది సరోజినీ దేవి, సుధీర్, సతీష్, విజయ్ లు ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటలకు సాయిబాబా కు హారతి మంత్రపుష్పం అంతరం అభిషేకంఆలయ అర్చకులు వొజ్జల సీతారాం, రామడుగు శ్రీనివాసులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ - సత్యనారాయణ అన్ని రకాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## విలాసాగర్ తనగుల అండర్ బ్రిడ్జ్ కు మహర్దశ

**-అండర్ పాస్ పనులను ఈనెల 26న ప్రారంభించనున్న ప్రధాని**

**-భారతదేశ అభివృద్ధి మోడీతోనే సాధ్యం.**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.**



**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** ఈనెల 26న తనుగుల - విలాసాగర్ అండర్ పాస్ పనులను వర్చువల్ గా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జమ్మికుంట మండలంలోని తనుగుల-విలాసాగర్ రైల్వే ఎల్ సి నంబర్ 26 వద్ద అండర్ పాస్ నిర్మాణ పనులను ఈనెల 26 సోమవారం రోజుల దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభిస్తారని బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. అమృత్ భారతదేశం పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల పునరావృద్ధి , రోడ్డు ఓవర్ బ్రిడ్జి , అండర్ పాస్ ల పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఉదయం 10:30 గంటలకు వర్చువల్ గా ప్రారంభిస్తారని తెలిపారు. ప్రధాని వర్చువల్ గా శంకుస్థాపన చేసే పనుల్లో జమ్మికుంట మండలంలోని తనుగుల- విలాసాగర్ అండర్ పాస్ ఉందన్నారు. అండర్ పాస్ నిర్మాణం తో ప్రజలకు, రైతులకు వ్యాపారస్తులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

## బొమ్మకల్‌లో బాబా రాందేవ్ గుడి ప్రారంభం

**-కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్**



**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్ ):** రాజస్థాన్ రాజపుత్రుల చిరకాల వాంఛ బాబా రాందేవ్ గుడి కట్టాలని కరీంనగర్ లోని బొమ్మకల్ ప్రాంతంలో యజ్ఞ వరాహ స్వామి మందిరం సమీపంలో బాబా రాందేవ్ గుడి ఈమధ్యనే ప్రారంభించబడినది. గత మూడు రోజుల క్రితం ప్రారంభ పూజలు చేపట్టారు. ప్రారంభ పూజలు సందర్భంగా బీసీ రవాణా శాఖ మాత్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ స్థానిక రాజకీయ నాయకులు ఈ మందిరాన్ని సందర్శించారు. ఈరోజు ముగింపుగా మళ్లీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి వారు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో వారితో కలిసి భోజనం చేశారు. వారి ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన పురుమల్ల శ్రీనివాస్ ని రాజపుత్ర వంశీయులు అభినందించారు.

## కొండయ్య మహారాజు పల్లకి ఊరేగింపు

**సిర్పూర్, ఫిబ్రవరి 24(నినాదం న్యూస్):** కౌటాల మండలంలోని మొగడ్ దగడ్ గ్రామంలో శనివారం కొండయ్య మహారాజ్ భక్తుల ఆధ్వర్యంలో వివిధ గ్రామాల భక్తులు భాజా భజంత్రీలతో ఊరేగింపుగా గ్రామంలో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం అంబెదా బండయ్య మహా రాజు ఉప దేశం ఇచ్చారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని ఆయన భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు సుదిరి మణిరామ్, పాల్ గోవిందరావు, రవి, రాధా కిషన్, అనిల్, బాలాజీ, శంకర్, జానకిరామ్, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.



# జనాన్ని విడి వనదేవతలు వనంలోకి

**-అమ్మవార్లను దర్శించుకున్న 5 లక్షల మంది భక్తులు..**
**-సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ చర్లపల్లి నరసయ్య**



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):**
జనం వీడి వనదేవతలు శనివారం సమ్మక్క సార లమ్మ జాతర కమిటీ చైర్మన్ చర్లపల్లి నరసయ్య ఉత్సాహ కమిటీ ఆధ్వర్యంలో కోయ పూజా రు లు నిర్వహణలో ప్రత్యేక పూజలు నిర్వహించి వ నంలోకి తీసుకెళ్లారు. ఈ మేరకు మాఘశుద్ధ పౌ ర్ణమి బుధవారం ప్రారంభమై గురువారం శు క్రవా రం 3 రోజులు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఉ త్సవాలకు లక్షలాదిమంది భక్తులతో కిటకిట లా డింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ చర్లపల్లి న రసయ్య మాట్లాడుతూ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా సుమారు 5 లక్షల మంది భ క్తులు దర్శించుకున్నారని అన్నారు. అమ్మ వార్ల ను ప్రజలు భక్తి శ్రద్ధలతో దర్శించుకొని ప్రశాంత వాతావరణంలో జాతర జరిగినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అలా గే ప్రభుత్వ అధికారులకు,సిఐ జగ దీష్,ఎస్సై వి జేందర్ రెడ్డి, వినీత, జూలపల్లి ఎస్సై శ్రీధర్, పో లీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోయడ వీరస్వామి, ఈవో ముధసాని సాయి శంకర్ తోపాటు ఉత్సాహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిషేధిత గంజాయి,డ్రగ్స్ పై అవగాహన

**వాలంటీర్లకు దిశా నిర్దేశం చేసిన పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి**

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిషేధిత గంజాయి,డ్ర గ్స్ పై అవగాహన సదస్సునిర్వహించారు. ఎన్ఎ స్ఎస్ వాలంటీర్లకు పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి దిశా నిర్దేశం నిర్వహించారు. ఈ మేరకుపెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో శనివా రం శ్రీవాణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల సుల్తానా బాద్ వారిజాతీయ సేవా పథకం ఐదో రోజుల్లో భాగంగా హౌస్ హెూల్డ్ సర్వే నిర్వహించడం తో పాటు పిల్లలతో మధ్యాహ్నం వేళ మద్యపానం, గంజాయి డ్రగ్స్ నిషేధిత కార్యక్రమం చేపట్టడం తో పాటు శ్రీరామ చంద్ర మిషన్ అల్లంకి రాజేం దర్ ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం తరగ తులు నిర్వహించారు. అలాగే అంబేద్కర్ కూడ లిలో విద్యార్థులతో డ్రగ్స్ నిషేధంపైన అవగాహ న ర్యాలీ తో పాటుగా మానవహారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి డిగ్రీ,పిజి కళా శాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్,జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఎర్ర రమేష్,పో త్కపల్లి ఎస్సైఅశోక్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ కోఆర్డి నే టర్ శ్రావణ్ ఇంచార్జ్ అంబాలకుమార్ అధ్యాప కులు సంతోష్,సురేష్,రమేష్,సంతోష్ రజిత, సౌజన్య విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృం దం పాల్గొన్నారు.





# సాగర్ నీటితో చెరువులు నింపి తాగు నీటి సమస్య తీర్చాలి



**మునగాల, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** సాగర్ ఎడమ కాలువకు నీటిని వదిలి లిఫ్టుల క్రింద ఉన్న చెరువులను, కుంటలను నింపి రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం వేసవి ప్రారంభంలోనే ఎండలు తీవ్రంగా మండి పోతున్నాయని, దీంతో ఇప్పటికే బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు ఇంకిపోయి అడుగంటి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో గ్రామాలలో మంచినీటి కొరత తీవ్రంగా ఏర్పడిందన్నారు .ఈ సమస్య పరిష్కారం కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని వదలని కోరారు. ఈ విషయమై తక్షణమే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకొని సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి లిఫ్ట్ ల క్రింద ఉన్న చెరువులు, కుంటలను నింపాలని కోరారు.

# ఇంటిపన్ను వసూలుకు 5 బృందాలు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24:- (నినాదం న్యూస్ ):**
మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఇంటిపన్ను వసూళ్ల కోసం ప్రత్యేకంగా ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్టు స్థానిక మునిసిపల్ కమీషనర్ ఎం డి. యూసుఫ్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్, వ్యాపార భవనాలపై ఉన్న ప్రస్తుత, గత బకాయిలు కలిపి మొత్తం నేటి వరకు రూ25.49కోట్ల రూపాయలు కాగా రూ5.50కోట్లు వసూలు చేశామని బకాయి రూ.19.98కోట్ల రూపాయలు ఉన్నాయని ఆయన తెలిపారు. గృహేతర, గృహాల, పరిశ్రమల, భవ నాల పన్నులు 22.05 కోట్ల రూపా యలు ఉండగా ఇప్పటివరకు రూ.5.24కోట్ల రూపాయలు వసూలు చేశామని ఆయన అన్నారు. అదేవిధంగా



కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు 68.02లక్షలు బకాయి ఉండగా రూ 30.76లక్షలు చెల్లించారని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు రూ.27.08లక్షలు బకాయిలో 1.89లక్షలు చెల్లించారని తెలిపారు. ఎన్ఎస్పీ క్యాంపు క్వార్టర్స్, ఈఈ, ఎస్ఈ కార్యాలయాలు రూ.40,57,673లు, హనుమాన్ పేట్లో దుకాణ సముదాయం రూ89,31,303లు, మిర్యాలగూడ ఫంక్షన్ హాల్ రూ.9,76,164లు భారీ బకాయిలు న్నారని చెల్లించాలని డిమాండ్ నోటీసు పంపామని, చెల్లించకుంటే చట్టపర చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆయన వెంట రెవెన్యూ ఆఫీసర్ కళ్యాణి ఉన్నారు.

## సమ్మక్క సారలమ్మలు వనప్రవేశం



**ధర్మారం ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):**
రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర శనివారం, సమ్మక్క సారక్క వనంలోకి ప్రవేశించడంతో పండుగ పూర్తయి నట్లు, కోయ పూజారులు వనంలో నుండి ఆ ఇద్దరి తల్లులను గద్దల పైకి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తర్వాత భక్తులు దర్శనం చేసు కొంటారు. సమ్మక్క సారలమ్మ జాతర మండలంలో నర్సింగాపూర్ కమ్మరి ఖాన్ పేట కొత్తూరు ధర్మారం ఎర్రగుంటపల్లి కిలవనపర్తి గ్రామాలలో జరిగింది. ధర్మారంలో అమ్మవార్ల ఉండి ఆదాయం 56 వేల పైచిలుకు, ఎనిమిది గ్రాముల బంగారం, ఒక తులం వెండి భక్తుల ద్వారా సమకూరినట్లు జాతర కన్వీనర్ మెడవేణి తిరుపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సింగిల్ విండో చైర్మన్‌గా యాదగిరిరావు

**-ఎన్నిక పత్రం అందిస్తున్న జిల్లా సహకార అధికారి**



**మంథని ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా అల్లాడి యాదగిరి రావును డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం యాదగిరిరావు తో కలిపి పదిమంది డైరెక్టర్లు చైర్మన్ ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ గా ఎలువకా కొమురయ్యను ఎన్నుకున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో సమీకరణాలు మారిపోయాయి. నూతనంగా ఎన్నికైన యాదగిరిరావుకు డైరెక్టర్లతో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు శు భాకాంక్షలు తెలిపి అభినందించారు.

## అంగన్వాడి చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాసన

**మంథని ఫిబ్రవరి 24( నినాదం న్యూస్):**
ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ దేవునురిభాను కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న హాజరై చిన్నారులచే అక్షరాభ్యాసం అన్నప్రాసన చేయించారు. అనంతరం కార్యదర్శి స్వప్న మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేసే బాలామృతం గుడ్లు, పాలు పంపిణీ చేయాలని పోషక లోపం కలిగిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి బరువు ఎత్తులో మార్పు వచ్చేలా కృషి చేయాలని వారన్నారు. నెలనెలా వారి ప్రగతిని పోషణ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మధుమతి రజిత రాజు మల్లమ్మ ఏఎన్ఎంలు సునీత సుజాత సరిత అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## మునగాలలో రోడ్డు ప్రమాదం ఇరువురికి గాయాలు

**మునగాల,ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రం నేషనల్ హైవే 65 శ్రీకళ వెల్డింగ్ వర్క్స్ సమీపాన శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాల పాలయ్యారు. స్థానికులు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.... మునగాల మండల కేంద్రానికి చెందిన ఆర్.ఎం.పి ఎండి సైదా దంపతులు మునగాల నుంచి కోదాడకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. మునగాల సర్వీస్ రోడ్డు దాటి హైవే 65 పై శ్రీ కళా బిల్డింగ్ వర్క్స్ సమీపాన వెనుక నుంచి ద్విచక్ర వాహనాన్ని విజయవాడ వెళుతున్న లారీ బలంగా ఢీకొట్టింది. వాహనం పైన ఉన్న సైదా దంపతులు తీవ్ర గాయాలకు గురయ్యారు. గాయాల పాలైన వ్యక్తులను 108 వాహనంలో మెరుగైన చికిత్స కోసం కోదాడకు తరలించినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.